## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) 2024 – 25 సంవత్సరానికి ఎన్నికైన బార్ అసోసియేషన్ కోరుట్ల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం కోరుట్ల కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో న్యాయమూర్తి సమక్షంలో కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసినారు అధ్యక్షులుగా తన్నీరు శ్రీనివాసరావు ఉపాధ్యక్షులుగా తోట ఆంజనేయులు ప్రధాన కార్యదర్శిగా సుతారి శ్రీనివాస్ రెడ్డి జాయింట్ సెక్రటరీగా మద్దుల రోజా లేడీ రిప్రజెంటేటివ్ గా చాప వందన సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా కస్తూరి రమేష్ కొంపల్లి సురేష్ జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా సయ్యద్ అనాసద్దీన్ ఊరడి నరేందర్ దీప లు ప్రమాణ స్వీకారం చేసినారు నూతన కార్యవర్గ సభ్యులను ఎలక్షన్ ఆఫీసర్స్ మచ్చ రమణమూర్తి చేన్న విశ్వనాథం ఓటారికారి శ్రీనివాస్ సంఘ విజయ్ సాయి లు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు ఈకార్యక్రమానికి బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు హాజరై కొత్త కార్యవర్గ సభ్యులను అభినందించారు

## నెరెళ్ల కాంగ్రెస్ శ్రేణుల మధ్య విప్ అడ్లూరి జన్మదిన వేడుకలు



ధర్మపురి ఏప్రిల్ 01(వుదయం విలేకరి): ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ జన్మదిన సందర్భంగా సోమవారం ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో నేరెళ్ల కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కాసారాపు బాలా గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రెడ్డవెని సత్యం, గోవింద పల్లె అధ్యక్షులు పురాంశెట్టి మల్లేశం,తోట్ల రాజన్న, ఆకుల పోశయ్య, వేముల సురేష్ , జూంజూరు అశోక్, మామిడిశెట్టి లక్ష్మణ్, ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దావనపల్లి మధు, గండికోట శేఖర్, ఓరగంటి గణేష్, నేరెళ్ల కాంగ్రెస్ యూత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వేసవిలో దాహం తీర్చడం మహాభాగ్యం

**– శక్తిపీఠం వ్యవస్థాపకులు శాంతానంద**



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 01( వుదయం ప్రతినిధి): వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చడం మహా భాగ్యం అని శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతనంద పురోహిత్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సెంటర్ చౌక్ లో 1981బి83 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పట్టణానికి దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వేసవి తాపానికి కొన్ని మంచినీళ్ళు అడుగుతారని అన్నారు. కానీ భోజనం ఎవరు అడగరని అన్నారు. వేసవి తాపం నుంచి రక్షించేందుకు పూర్వ విద్యార్థులు చాలివెంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. పూర్వ విద్యార్థులు కే.భీమయ్య గౌడ్,రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ గత ఏడాది నుంచి చలివెంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహం తీరుస్తుందని తమకు ఎంతో సంతృప్తి నిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్, బి.వి.ఎన్ రెడ్డి, వెంలగిరి కాంబ్లే,సత్యనారాయణ, సత్యనారాయణరెడ్డి, గోపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



కొండపాక/వుదయం: బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించిన మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబటి బాలచంద్రం గౌడ్ అన్నారు. సోమవారం కొండపాక మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ స్థానం నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రచారం చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు చేతికి అందిన కొన్ని వేల ఎకరాల పంటలకు నీరు లేక ఎండి పోతుంటే కాంగ్రెస్ నాయకులు మూగపోయి చూస్తున్నారు తప్ప రైతులకు చేసింది ఏమి లేదు అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దోమల దుర్గాప్రసాద్,సాధుపల్లి కనకసేన గౌడ్,పాండు గౌడ్,కొడకండ్ల వెంకటేష్ గౌడ్,తిప్పారం హరిశ్ గౌడ్ఉ నుగురి జైపాల్,పాశం శివ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

**– విప్ అడ్లూరి కి గజమాలతో సత్కారం**







ధర్మపురి,ఏప్రిల్ 01(వుదయం విలేకరి): ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని సోమవారం మొదటగా శ్రీలక్ష్మీ నరసింహా స్వామివారి ప్రధాన అనుబంధ ఆలయాల్లో స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం విప్ ను గజమాలతో సత్కరించారు. ధర్మపురి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య విప్ అడ్లూరి కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ అందరితో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించు కోవడం ఆనందంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ప్రజా నేతగా నిరంతరం ప్రజలకి అందుబాటులో ఉంటూ అభివృద్దే లక్ష్యం గా,ప్రజాసేవే ధ్యేయంగా, ప్రజా సేవకే అంకితం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్,ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు.రవీందర్, సింహా రాజు ప్రసాద్,చిలుముల లక్ష్మణ్,జె.సుముఖ్, రాందేని. మొగలి,కౌన్సిలర్లు వేముల. నాగలక్ష్మి,సంఘనబట్ల సంతోషి, జక్కు.పద్మ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని సేవలు మరువలేనివి

**– నిరంతర శ్రమజీవి వెంకటయ్య ఉపాధ్యాయుడు**
**– ఆయన సేవలతోనే పాఠశాలకు గుర్తింపు**
**– ఎం ఈ ఓ శంకర్ నాయక్**



వెల్దండ ఏప్రిల్ 1 (వు ద యం ప్రతినిధి): ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని, 14 సంవత్సరాలు వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన తలారి వెంకటయ్య సేవలు తన పని చేస్తున్న పాఠశాలకే గుర్తింపు వచ్చే విధంగా నిరంతర శ్రమజీవి అని వెల్దండ మండల విద్యాధికారి శంకర్ నాయక్ అన్నారు. సోమవారం పెద్దాపూర్ పాఠశాలలో తలారి వెంకటయ్య శాంత పదవి విరమణ వీడ్కోలు సన్మాన సభకు ఎంఈఓ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రుడు సభ అధ్యక్షత ఎంఈఓ శంకర్ నాయక్, పాఠశాల హెచ్ఎం చంద్రులు మాట్లాడుతూ వెంకటయ్య ఉపాధ్యాయుడు పని చేసిన పాఠశాలకే గుర్తింపు తేవడంతోపాటు అనేకమంది ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన పలుమార్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారని వారు గుర్తు చేశారు. శేష జీవితంలో కూడా ఉపాధ్యాయులకు విద్యార్థులకు అవసరమాకు పలు సూచనలు సలహాలు ఇవ్వాలని వారు కోరారు ఉపాధ్యాయుడు వెంకటయ్య మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విధులు నిర్వహించానని ఏ పాఠశాలకు వెళ్లిన తోటి ఉపాధ్యాయులతో కలిసి ఎంతో ఆనందంగా విధులు నిర్వహించాలని ఉపాధ్యాయ వృత్తికి విరమణ పొందడం బాధ కలిగిన ఉద్యోగంలో పదవి విరమణ తప్పనిసరి కావడం తో ఎంతో ఆనందంగా విద్యార్థుల తోటి ఉపాధ్యాయుల మధ్యలో సన్మాన కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు అదేవిధంగా పాఠశాల అభ్యున్నతికి తన వంతుగా పదివేల రూపాయల చెక్కును అందిస్తున్నారని హెచ్ఎం చంద్రుడు ఎంఈఓ శంకర్ నాయక్ లకు అందజేశారు విద్యార్థులు తమ ఆటపాటలతో పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో అలరింప చేశారు. పదవి విరమణ వీడుకోలు సన్మాన సభ కార్యక్రమానికి వెల్దండ కామా కల్వకుర్తి మండలాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు , రిటైర్ ప్రధానోపాధ్యాయులు వనజ ,జహంగీర్ ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు చిన్నయ్య రాజేందర్ నాగభూషణం, వెంకట్ రెడ్డి జైపాల్ రెడ్డి లతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సివిల్ ఫిర్యాదులను కోర్టులోనే పరిష్కరించుకోవలి

**– జిల్లా ఎస్పీ**



గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి): ప్రజావాణి (ప్రజా ఫిర్యాదుల స్వీకరణ దినం) సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి 6 ఫిర్యాదులు రావడం జరిగింది. పిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను స్వయంగా విన్న జిల్లా ఎస్పీ రితిరాజ్ వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సింది గా ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్ లకు, ఎస్సై లకు ఆదేశించడం అయినది. అలాగే సివిల్ ఫిర్యాదులను కోర్టులోనే పరిష్కరించుకోవలసింది గా వారికి సూచించడమైనది. ప్రజలు తీసుకు వచ్చిన ఫిర్యాదులపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేకూర్చే ఏ ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్– 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. సోమవారం వచ్చిన పిర్యాదులు సపోట పండ్ల తోటకు నిప్పు అంటించిన అంశంకు సంబందించి 1 పిర్యాదు, గొడవలకు సంబందించి 1 పిర్యాదులు, రోడ్డు ప్రమాదానికి సంబందించి 1పిర్యాదు, ఇతర అంశాలకు సంబంధించి 3 పిర్యాదులు అందాయని ఎస్పీ రితిరాజ్ తెలిపారు.

## పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ టి. బాలచందర్ ను కలిసిన

**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెంబర్ నరసింహ**




గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి): గద్వాల పట్టణ నూతన ట్రాఫిక్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన టి. బాలచందర్ ని 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెంబర్ నరసింహ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.


## రక్త దానం ప్రాణదానం కోరుట్ల సేవాదల్...

**– 15వసారి రక్తదానం చేసిన ఆడకు మధు**



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న యువతికి డెలివరీ కోసం అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం అవ్వగా కోరుట్ల సేవాదల్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు ను సంప్రదించగా విషయం తెలుసుకున్న కోరుట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆడేపు మధు వెంటనే స్పందించి తన రక్తాన్ని దానం చేశారు ఇప్పటి వరకు ఆయన 15 వసారి దానం చేశారు ఈ సందర్భంగా రక్త దానం చేసిన ఆడేపు మధు ని హాస్పిటల్ వైద్యులు సిబ్బంది రోగి బంధువులు తదితరులు అభినందించారు

## నేడు ఎల్లమ్మ తల్లికి పూజలు అభిషేకాలు బోనాలు



ఖానాపురం ఏప్రిల్ 1 వుదయం ప్రతినిధి: మండల కేంద్రంలోని 2వ వార్డులో గల ఎల్లమ్మతల్లికి నేడు (మంగళవారం) పూజలు అభిషేకాలు బోనాలను సమర్పిస్తున్నట్లు ఎల్లమ్మతల్లి కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం నుండి ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ కమిటీ సభ్యులు తెలుపుతూ మధ్యాన్నం మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు తెలుపుతూ సాయంత్రం ఎల్లమ్మతల్లికి బోనాలను సమర్పించి ఒగ్గు కళాకారులచే కథలను నిర్వహిస్తున్నట్లు వారు తెలుపుతూ ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ భక్తులందరూ పాల్గొని ఎల్లమ్మతల్లి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రబీంద్రలో పక్షుల గూడ్లు ఏర్పాటు



ముధోల్, ఏప్రిల్1 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రమైన ముధోల్లోని రబింద్రా ఉన్నత పాఠశాలలో పక్షుల గూడ్లు ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ ఆనంవార్ సాయినాథ్ మాట్లాడుతూ జీవావరణంలో మానవులతో పాటు ఇతర జీవులు తన మనుగడను కొనసాగిస్తూ తన జీవితాన్ని గడుపుతూ ఉంటాయని అన్నారు. నేటి సమాజంలో మానవునికి కావలసిన అనేక సదుపాయాలను తాను సమాకూర్చుకుంటున్నాడని వివరించారు. మానవుడు తనతో పాటు జీవనం కొనసాగించే మూగజీవులను, పక్షులను నిర్లక్ష్యం చేస్తున్నాడు. ముఖ్యంగా వేసవికాలంలో పక్షులకు, వన్యజీవులను ఆహార కొరత– నీటి కొరత చాలా ఉంటుందని తెలిపారు. పక్షుల నీటికొరత– ఆహార కొరత తీర్చటానికి రబింద్రా ఉన్నత పాఠశాల యాజమాన్యం మానవత్వాన్ని చాటుతూ పక్షుల కొరకు సువిశాల హృదయంతో ప్రత్యామ్నాయంగా పక్షుల ఆహార నీటి కొరత తీర్చడానికి పక్షుల “ఆహారపు గూడ్లు” ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పర్యావరణ పరి రక్షకులు ఐఐటి ప్రొఫెసర్ రాములు పక్షుల ఆహారపు గూడ్లను అందించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కె ఫ్లాగ్ మార్చ్



జగిత్యాల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మల్యాల కేంద్రంలో జిల్లా పోలీస్ కేంద్ర బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ వంటి కవాతును అడిషనల్ ఎస్పీ భీమ్ రావు ఏ ఏస్ పి శివం ఉపాధ్యాయ జెండా ఊపి ప్రారంబించారు త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు

ఈ ఫ్లాగ్ మార్చ్ లో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ డిఎస్పీ రఘుచందర్ సిఐ రవి అర్ఐ వేణు ఎస్ఐ రహీం సిఐఎస్ఎఫ్ అదికారులు పోలీస్ సిబ్బంది సిఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

## మంచినీటి సరఫరా సకాలంలో విడుదల చేయాలని అధికారులకు వినతి పత్రము



ఖమ్మం ఏప్రిల్ (వుదయం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సరఫరా లో గత నెల రోజులుగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న తాగునీరు దొరకక తీవ్ర అవస్థలు పడుతున్న పేదరికం సమస్యలు తెలుసుకుని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగినది అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత నెల రోజులుగా తాగునీరు సరఫరా లో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మంచినీరు సరఫరా ఉదయం వస్తుందో మధ్యాహ్నం వస్తుందో రాస్తున్నదో తెలియక కళ్ళు కాయలు కాస్తున్నాయని ఎదురుచూసిన రోజు మంచి నీరు రాదని సమయపాల లేకుండా రాత్రి 11 గంటలకు మంచినీళ్లు సరఫరా చేస్తున్నారని నిద్రించే సమయంలో నీటి సరఫరా చేయుట వలన మహిళలు అనేక ఇబ్బంది గురుగుచున్నారని తక్షణమే మంచినీటి సరఫరాని సకాలంలో విడుదల చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని అధికారులు డిమాండ్ డిమాండ్ చేయటం జరిగినది మంచినీటి సరఫరా లో పాలకులు అధికారులు విఫలం చెందాలని మంచినీటి సరఫరా సకాలంలో విడుదల చేయాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగినది . ఈ వినతి పత్రము కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వేల్పుల సుధాకర్ , బీసీ సెల్ జిల్లా కన్వీనర్ దాసరి మధుసూదన్ రావు , అధికార ప్రతి ధనియాకుల వెంకన్న నారాయణ యాదవ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి మహేందర్ సింగ్ , దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లేల నాగరాజు , టూ టౌన్ ఉపాధ్యక్షులు రవి గౌడు , శ్రీ వెంకట టూ టౌన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , కొప్పుల లక్ష్మీనరసింహం తదితరులు డిప్యూటీ కమిషన్ సంపత్ కుమార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగినది.

## పోలీస్ స్టేషన్ రైటర్స్ చే సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీవి లిడా. శబరిష్ ఐ పి ఎస్



ములుగు, ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి): ఎఫ్ఐఆర్ పార్ట్ 1పార్ట్ 2 ఛార్జ్ షీట్ కోర్టు డిస్పోజల్ వంటి అంశాలను మెరుగ్గా పొందుపరచాలని ఆదేశాలు జారీ. నివేదిక పరిశీలన ( నేరాలు ప్రమాదాలు జరుగు స్థలాలను గుర్తించుట తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం) ఈరోజు ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ములుగు జిల్లాలో గల అన్ని పోలీస్ స్టేషన్లో గల రైటర్స్ తో జిల్లా ఎస్పీ డా శబరిష్ ఐ పి ఎస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా రైటర్స్ తో వారి వారి పోలీస్ స్టేషన్ల లో పిటిషన్ల స్వీకరణ కేసుల నమోదు పార్ట్ 1 పార్ట్ 2 నమోదు ఛార్జ్ షీట్ నమోదు కోర్ట్ డిస్పోజల్ వంటి 7 ఇంటిగ్రేటెడ్ ఫార్మ్స్ పై వారి యొక్క విధానాన్ని నైపుణ్యతను పరిశీలించి ఇంకా మెరుగైన విధంగా కేసులలో నమోదు పరిశీలించారు. ఈ యొక్క అంశాల నమోదు ఆధారంగా బాధితులకు స్వత్వర న్యాయం అందించేలాగున పనిచేయాలని ఆదేశించారు. ఎస్పీ ముఖ్యంగా %ఙజుజణాూూవీ% నివేదికను పరిశీలించారు. ఈ యొక్క నివేదిక ద్వారా ఏ ఏ ప్రాంతాలలో నేరాలు మరియు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నవి పరిశీలించి నేరాలు ప్రమాదాల శాతాన్ని తగ్గించే దిశగా రహదారి యొక్క మూల మలుపుల వద్ద గల బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి దానికి అనుగుణంగా హెచ్చరిక బోర్డులు రేడియం స్టిక్కర్స్ ను అంటించి ప్రమాదాలను తగ్గించే దిశగా కృషి చేయాలనీ ఎస్పీ ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమంలో డి ఎస్ పి డి సి ఆర్ బి రాములు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీలక్ష్మీ నృసింహుని సన్నిధిలో

### ప్రభుత్వ విప్ అడ్లూరి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

– దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు



ధర్మపురి ఏప్రిల్ 01(వుదయం విలేకరి): ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినం పురస్కరించుకుని సోమవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయంలో ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు.రవీందర్ అధ్వర్యంలో అభిషేకం,అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కు రవి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం, శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వార్ల ఆశీర్వాదం తో విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ భవిష్యత్ లో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలనిఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వేముల రాజేష్, వొజ్జల లక్ష్మణ్, గుడ్ల రవి,రమణ, శ్రావణ్, ఉత్సవ కమిటీ సభ్యులు స్తంబంకాడి గణేష్, మాదాసు మల్లేష్,నేదునూరి శ్రీధర్,కోమిరెల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మొర్రిగూడ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



జన్నారం,ఏప్రిల్ 1(వుదయం ప్రతినిధి) మండలంలోని మోర్రిగూడ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. ఆ గ్రామంలోని తిరుమల గ్రామైక్య సంఘం,డిఆర్డిఏ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి,ఎంపీడీవో శశికళ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని,రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసుంధర మండల సమాఖ్య ఓబీలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపకల్పన...

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- త్రాగునీటి సరఫరా పరిశీలనకు ప్రత్యేక అధికారుల నియామకం
- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు
- పాఠశాలలో మౌళిక వసతుల పనులు సకాలంలో పూర్తి చేయాలి
- ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బ నియంత్రణకు చర్యలు చేపట్టాలి
- త్రాగునీటి సరఫరా ధాన్యం కొనుగోలు పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



జగిత్యాల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) రానున్న రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి జనావాసానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక ధాన్యం కొనుగోలు పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండి ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామన్నారు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల గ్రామ స్థాయిలలో ప్రత్యేక అధికారులను నియమించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామ స్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు పట్టణాలలో గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు రానున్న రెండు నెలల పాటు క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రిజర్వాయర్లలో త్రాగునీటికి అవసరమైన మేర సమృద్ధిగా నీరు అందుబాటులో ఉందని త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ సక్రమంగా నిర్వహిస్తే ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు ఎదురు కావని సీఎస్ పేర్కొన్నారు రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రతి రైతు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సిఎస్ అన్నారు జిల్లాలలో వరి సాగు చేస్తున్న రైతులను సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ప్రతి రోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని సిఎంఆర్ రా రైస్ డెలివరీపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం అదనపు టాయిలెట్ల నిర్మాణం తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు పాఠశాలలో మౌళిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణ చేసి క్షేత్ర స్థాయిలో మరోసారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్ అన్నారు ప్రతి మండల స్థాయిలో పాఠశాలలో మౌళిక వసతుల కల్పనపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఎంపీడీవో పాఠశాల నిర్వహణ కమిటీలతో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలన్నారు పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలు ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడ దెబ్బలకు గురి కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ఏప్రిల్ మే నెలలో ఇంకా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు

వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన నీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు వడ గాలులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని వడ గాలులకు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలన్నారు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో తహసిల్దార్ గ్రామ పంచాయతీ పాఠశాలలు ప్రజలకు మహిళా సంఘాల సమావేశాల్లో ఇంటింటికీ తెలియజేసే విదంగా ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేసి విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు త్రాగునీటి సరఫరా అంశాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని జిల్లాలో సజావుగా త్రాగునీటి సరఫరా జరిగే విధంగా ఎప్పటికప్పుడు పట్టిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలు ముందస్తు చర్యలు వంటి వివరాలు తెలియజేసే విధంగా జిల్లాలోని అన్ని గృహాలకు పోస్టర్ కరపత్రాలను అందజేయాలని తెలిపారు ముఖ్యంగా పిల్లలు వృద్దులు ఎండ సమయాల్లో బయటికి వెళ్లకుండా ఉండాలని తెలిపారు జిల్లాలో ముఖ్య కూడళ్లలో కార్యాలయాల్లో అధికారుల వాహనాల్లో దేవాలయ ప్రాంగణాలు ఉపాధి హామీ పనుల స్థలాల్లో పాఠశాలలు వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో రద్దీ ప్రదేశాలు ఉన్నచోట ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు జిల్లాలో అన్ని కొనుగోలు కేంద్రాలను త్వరలో ప్రారంభించాలని తెలిపారు ఆయా కేంద్రాల్లో త్రాగునీరు ఓఆర్ఎస్ పాకెట్స్ ఉంచాలని ధాన్యం కొనుగోలు ధరలు టోల్ ఫ్రీ నెంబర్ తదితర విషయాలు తెలిసే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు దివాకర పి రాంబాబు డి ఆర్ డి ఓ సంపత్ రావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్ జిల్లా వైద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్ రావు పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హతీరాం డిపిఓ దేవరాజ్ జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరు రహమాన్ మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా సతీశ్ ఈఈ గ్రిడ్ శేఖర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## దళిత యువకుడు పై జరిగిన అవమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

– సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ




కొత్తగూడ మార్చి 31(వుదయం ప్రతినిధి ):మండలంలోని గుంజేడు గ్రామంలోని చిట్యాల గడ్డ కు చెందిన ఒకాయల కార్తిక్ అనే దళిత యువకుడిపై డిజె సామాగ్రి దొంగలించాడనే నెపంతో పోగుల్లపల్లి కి చెందిన గద్ద అశోకు కమ్మ హరీష్ వట్టం నాగరాజు లు అత్యంత కిరాతకంగా దాడి చేసి గాయాలపై కారంపొడి చల్లుతూ కట్టేసి కొట్టిన అవమానుష దుశ్చర్యను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పాకాల కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ, అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు, ప్రజల శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు తీవ్రంగా ఖండిస్తున్నాం అనీ అన్నారు. అత్యంత అవమానిషంగా అతి కిరాతకంగా దాడి చేసి వీడియోలు తీస్తూ పైశాచిక రాక్షస ఆనందాన్ని పొందిన గద్ద అశోక్ , కమ్మ హరీష్, వట్టం నాగరాజు, మరియు ఈ దాడిలో భాగస్వాములైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు అటెంప్ట్ మర్డర్ కేసును నమోదు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ యొక్క ఘటనకు సహకరించి, గ్రామపంచాయతీ తలుపులను అర్ధరాత్రి తెరిపించిన కార్యదర్శి కారోబార్ ల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా ఈ కేసును దారి మళ్ళించడానికి రాజకీయ నాయకులు జోక్యం చేసుకోవడం కూడా సరైనది కాదని అన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన ఈ దాడిని ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని ఈ దాడిని కుల సంఘాలు ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులు యాదగిరి. యుగంధర్.దేవులపల్లి, మంగన్న, పోతుగంటి, వెంకన్న, పి వై ఎల్ మాజీ మండల కార్యదర్శి జక్కుల సమ్మన్న పాల్గొన్నారు.

## కరీంనగర్ త్రీ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన కేంద్ర సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలు



కరీంనగర్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కు విచ్చేసిన సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో సోమవారంనాడు త్రీ టౌన్ పోలీసు స్టేషన్ ల పరిధిలో, గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కరీంనగర్ గాంధీ చౌరస్తా వద్ద ప్రారంభమై కిసాన్ నగర్, ప్రవిస్థా రోడ్ మీదుగా కార?నాగడ్డ, నాఖా చౌరస్తా పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు మరియు స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సీ.ఐ.ఎస్.ఎఫ్ సేవలు వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐ.పీ.ఎస్. తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ , కంపెనీ కమాండంట్ విక్రాంత్, అసిస్టెంట్ కమాండంట్ విజేందర్, ఇన్స్పెక్టర్ లు జాన్ రెడ్డి (త్రీ టౌన్) ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీల తిరుగు బావుట అరుణ్ కుమార్ ను గెల్పించుకుందాం

– తుడుందెబ్బ “పిలుపు.



కొత్తగూడ మార్చి 31(వుదయం ప్రతినిధి): ఆదివాసీ హక్కుల పోరాట సమితి” తుడుందెబ్బ “రాష్ట్ర అధ్యక్షులు నిర్వీరామ ఉద్యమ రథ సారథి ఆదివాసీల హక్కుల కోసం పరితపించే పోలికేక డా, మైపతి అరుణ్ కుమార్ ను తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇండిపెండెంట్ గా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో బరి లో నిల్పటం కోసం తుడుందెబ్బ సన్నద్ధమైందనీ మైపతి అరుణ్ కుమార్ ఆదివాసీల సమస్య ల పరిష్కారం కోసం నిత్య పరిశోధక విద్యార్థి గా నాయకునిగా ఆదివాసీ ప్రజా సమస్య ల పట్ల పట్టు కలిగిన నాయకుడని ఆదివాసీలకు భారత రాజ్యాంగం లో కల్పించబడిన హక్కులు, చట్టాల పట్ల పరిపూర్ణ మైన అవగాహన కలిగి ఉన్న మేధావి అని రాష్ట్రము లోని ఆదివాసీలు ఎదురుకొంటున్న అనేక మైన ఇబ్బందులను చవి చూసి అధికార యంత్రాంగం తో మాట్లాడి పరిష్కారం చేసే సామర్థ్యం ఉన్న వాడని ఆదివాసీలకు లంబాడిలా కారణంగా జరుగుతున్న అన్యాయం పైన నిరంతరం తన దైన పోరాట పటిమ తో ఎస్టీ జాబితా నుంచి లంబాడిలను తొలగించడం కోసం ఇప్పటికప్పుడు నినదిస్తూ ఆదివాసీ సమాజ మేల్కొపు కోసం తుడుందెబ్బ, అనుబంధ సంఘాలైన ఏ ఎస్ యూ , ఏ ఎమ్ ఎస్ ఏ ఆర్ ఎస్ , ఆదివాసీ ఎంప్లాయిస్ యూనియన్ లను తన పోరాటం లో భాగస్వామ్యం చేసుకుంటూ ఉద్యమాలను కొనసాగించే నాయకుడని ఇలాంటి నాయకులను మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం లో పోటీ చేస్తే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని సుధీర్ఘ ఆలోచన చేసి తుడుందెబ్బ మైపతి అరుణ్ కుమార్ ని బరిలో నిల్పడం జరుగుతుందని అరుణ్ కుమార్ గెల్పు కోసం ఆదివాసీ ప్రజలు, మేధావులు, విద్యార్థులు, మహిళలు ప్రజా స్వామిక వాదులు సహకారం అందించి ఆదివాసీ ల అస్తిత్వ పోరాటానికి బాసట గా నిలువాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పిలుపుంచారు.

## ఎంపి స్థానాన్ని ప్రధానికి కానుకగా ఇద్దాం

బోథ్, ఏప్రిల్ 1(ఎ.ఎం.ఎస్): మాజి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డిను ఆదిలాబాద్ పట్టణంలోని ఆమె నివాసంలో బిజెపి ఎంపీ అభ్యర్థి గొడం నగేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ టికెట్ ప్రకటన అనంతరం ఆమెను మొదటిసారిగా కలిశారు. ఈ మేరకు పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల్లో తీసుకోవలసిన కార్యచరణపై చర్చించారు. ఆదిలాబాద్ ఎంపీ సీటును భారీ మెజార్టీతో విజయం సాధించి ప్రధాని మోడికి కానుకగా ఇవ్వాలని నేతలు పేర్కొన్నారు.

# నేత్ర పర్వంగా శ్రీ ఉగ్రనారసింహ స్వామి వారి ఏకాంత ఉత్సవం






ధర్మపురి ఏప్రిల్ 01 (వుదయం విలేకరి): ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి ఏకంతోత్స వాలు నేత్ర పర్వంగా నిర్వహించారు.స్వామి వారి ఏకాంత ఉత్సవాల సందర్భం గా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. వివిధ రకాల పుష్పాలతో స్వామివారి మూల విరాట్టును అలంకరింప చేశారు. రాత్రి ప్రారంభమై అర్ధరాత్రి వరకు కొనసాగిన ఏకాంత ఉత్సవాలలో ముందుగా ఉగ్ర నరసింహ స్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవ మూర్తులను అలంకరించి గరుడ స్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మంత్రోచ్చారణలు,సంగీత నృత్యాలతో బోయితో ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేశారు.అనంతరం కార్యనిర్వహ ణాధికారి సంకటాల శ్రీనివాస్, ఉత్సవ చైర్మన్ జక్కు.రవీందర్ ఆధ్వర్యంలో యజ్ఞచార్యులు కందాలై.పురుషోత్తమాచార్యుల నేతృత్వంలో ముఖ్య అర్చకులు నంబి. శ్రీనివాసాచార్యులు,నెరేళ్ల. శ్రీనివాసాచార్యులు,నంబి నరసింహమూర్తి వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ ముత్యాల శర్మ, సంతోష్ శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ రుత్వికులు ఆలయ ప్రాంగణంలో సర్వాంగ సుందరంగా అలంకరించి న కల్యాణ మండపంలోని ఉయ్యా లలో శ్రీలక్ష్మీ సమేత ఉగ్ర నరసింహ స్వామి వారినిపవళింపు గావించి సాంప్రదాయ రీతిలో ఏకాంత ఉత్సవాలు నిర్వహించా రు.అనంతరం పవళింపుసేవ నీరాజనం ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్



సంగి.సత్తెమ్మ, మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,సూపరిండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ ఆల్వాల్ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ దే విజయం...

- బికార్యకర్తలంతా కలిసి భారీ మెజార్టీతో మల్లు రవిని గెలిపించాలి...
- బిబీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేదు...
- బిఆర్థిక ఇబ్బందులు ఉన్నా...ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నాం...
- బికేసీఆర్ ను దుర్మార్గుడు అన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇప్పుడు ఆయన పంచనే చేరాడు ప్రవీణ్ కుమార్ కు ఓట్లు అడిగే హక్కు లేదు..



అచ్చంపేట2024 ఏప్రిల్01 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అచ్చంపేట్, కల్వకుర్తి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ లెవల్ కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిధిగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి బహుమానంగా ఇద్దామని కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారంటీలు అమలు చేసిందని, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల ను అమలు చేయలేదన్నారు. 100రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాను చేసిన తప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీ అసమర్ధత వల్లే నేడు రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాజకీయ లబ్ధి పొందేందుకు పంటలు ఎండిపోయినాయి అంటూ జిల్లా పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. చేసేదంతా చేసి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. దళితులకు మూడెకరాల భూమి నుంచి దళితబంధు వరకు ఇచ్చినా ఏ ఒక్క హామీని నెరవేర్చని ఘనత కేసీఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టయినా పూర్తి చేశారా..?, ఈ ప్రాంతానికి కనీసం నీళ్లు ఇవ్వాలన్న ఆలోచనైనా చేశారా? యువతకు ఉద్యోగాలు ఇచ్చారా, పల్లెలను అభివృద్ధి చేశారా? ఏం చేశారని బీఆర్ఎస్ నాయకులు ఇవాళ ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అందుకే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కేసీఆర్ ను దుర్మార్గుడు అన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇప్పుడు ఆయన పంచనే చేరాడని, ప్రవీణ్ కుమార్ కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి, మాజీ ఎంపీ మందా జగన్నాథం, మాజీ మంత్రి చిత్త రంజన్ దాస్, టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలి



కాసిపేట ఏప్రిల్ 1 (వుదయం విలేకరి): దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధి పెద్ద అరడపల్లి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ ను బెల్లంపల్లి ఏసిపి ఏ రవీందర్ మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. శశిధర్ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలని కోరారు వారితో పాటు దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు

# నేటి రైతు దీక్షను విజయవంతం చేయండి..

- బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు..

కరీంనగర్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంగళవారం కరీంనగర్ లో పార్లమెంట్ ఎన్నికల కార్యాలయం వద్ద తలపెట్టిన రైతు దీక్షను విజయవంతం చేయాలని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పంట చేతికోచ్చే సమయంలో సాగునీరు లేక రైతులు అల్లాడుతుంటే నిమ్మకు నీరెత్తినట్టు ఉందన్నారు. పార్లమెంటు పరిధిలో బిజెపి శ్రేణులంతా రైతాంగానికి అండగా నిలవాలన్నారు. మంగళవారం తలపెట్టిన రైతు దీక్షతోపాటు తదనంతరం రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ స్థానికంగా కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే పార్లమెంట్ పరిధిలో అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ అందించాలనే



డిమాండ్ తో చేపట్టబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వ్యర్థాలను రోడ్లపై పడవేయకూడదు

- పడవేసినచో పురపాలక చట్టం 2019 ప్రకారం చట్టరిత చర్యలు తీసుకోబడును..
- మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి

కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) మున్సిపల్ కమిషనర్ బి తిరుపతి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ రైల్వే స్టేషన్ రోడ్ లో కల్లూరు రోడ్ లో ఉన్నటువంటి కొబ్బరి బోండాలు చికెన్ వేస్ట్ బట్టలు గృహ నిర్మాణ వ్యర్థాలను సి అండ్ డి వేస్ట్ తొలగించడం జరిగింది కోరుట్ల పట్టణంలోని కొబ్బరి బోండాల వ్యాపారస్తులకు చికెన్ సెంటర్లు జ్యూస్ సెంటర్లు ఇతర దుకాణ యజమానులకు పట్టణ ప్రజలు మీ దగ్గర ఉత్పత్తి అయిన కొబ్బరి బొండాల చెత్తను చికెన్ వేస్ట్ ఇండ్ల నుండి వచ్చేటటువంటి బట్టలు గృహ నిర్మాణ చెత్తను ఇతర చెత్తను రైల్వే స్టేషన్ పైన అయిలాపూర్ రోడ్డుపైన కల్లు రోడ్డుపైన ఇతర దారుల పైన ఎవరైనా వేసినట్లయితే భారీ జరిమానా విధించడంతోపాటు తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం చట్టరీత్య చర్యలు



తీసుకోబడునని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి తెలియజేశారు

# అవినీతికి పాల్పడుతున్న రేషన్ షాపును రద్దు చేయాలి..

- అర్హత కలిగిన వాళ్లకు కేటాయించాలి...
- జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించిన గ్రామ యువకులు

కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో గల హరిజన చౌకోదాల దుకాణంలో అవినీతి ఆరోపణలతో 17 7 2020 తాహసిల్దార్ ఆర్ ఐ సమక్షంలో రద్దు చేశారు ఇదే దుకాణం ఇన్చార్జిగా ఇతరులకు కేటాయించారు ఆ రేషన్ షాపును రద్దుచేసి కొత్తగా నోటిఫికేషన్ ద్వారా అర్హత కలిగిన వాళ్లకు కేటాయించాలని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు గ్రామ యువకులు సోమవారం పైడిమడుగులో చౌక ధర దుకాణం వద్ద వినతి పత్రం అందించారు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి కాకుండా కొత్తగా అర్హత ఉన్న వాళ్లకు కేటాయించాలన్నారు ఈ వినతి పత్రాన్ని తహసిల్దార్ ఆర్డీవో డిఎస్ఓ జిల్లా కలెక్టర్కు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డి ప్రదీప్ లంక ధర్మయ్య దుంపల నితిన్ ప్రమోద్ జగన్ మణిదీప్ టి వినయ్ డీ లోకేష్ రాకేష్ కే రామకృష్ణ బి మహేష్ బి మహీధర్ తదితరులు పాల్గొన్నారు

# పక్కా ప్రణాళికతో త్రాగు నీటి సరఫరా::రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి








మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 01, వుదయం జిల్లా ప్రతినిది): త్రాగు నీటి సరఫరా పరిశీలనకు ప్రత్యేక అధికారుల నియామకం ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా కార్యచరణ రూపకల్పన నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధర పై కోనుగోలు లిపాఠశాలలో మౌలిక వసతుల పనులు అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా పూర్తి చేయాలి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బల నియంత్రణ చర్యలు చేపట్టాలి త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పన పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రానున్న 2 నెలల పాటు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని , ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవి త్రాగునీటి సరఫరా ప్రణాళిక,ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉన్నామని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగునీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీరథ ద్వారా అందుబాటులో ఉన్న వ్యవస్థను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో , గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సి ఎస్ కలెక్టర్లకు సూచించారు.మిషన్ భగీరథ వ్యవస్థ, స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామస్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు.

అత్యవసర పరిస్థితులలో స్థానికంగా ఉన్న వ్యవసాయ మోటార్లను వినియోగించు కోవాలని సిఎస్ అధికారులకు సూచించారు. పట్టణాలలో గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరా ను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గి పోతున్నాయని, పట్టణాలు , నగరాలలో, గ్రామీణ ప్రాంతాలలో సైతం ట్యాంకర్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే సకాలంలో సరఫరా చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ కు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. రాబోయే 4 రోజుల్లో 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2203/- , సాధారణ రకం ధాన్యానికి 2183/- మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా ,టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి ఎస్ అన్నారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సి.ఎం.ఆర్, రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని క్షేత్రస్థాయిలో మరో సారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్ అన్నారు. ప్రతి మండల స్థాయిలో పాఠశాల మౌలిక వసతుల కల్పన పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ,ఎంపీడీవో , పాఠశాల నిర్వహణ కమిటీ లో ఉన్న స్వశక్తి మహిళా సంఘాల తో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని , ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలు ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. ఎండల తీవ్రత రోజు రోజుకు కు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వడ దెబ్బల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్, మే నెలలో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన మీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్, అద్వైత్ కుమార్ సింగ్ సమావేశం నిర్వహించి జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు సలహాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ , లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, డీఈఓ రామారావు, డీ.ఎం.హెచ్.డాక్టర్ కళావతి బాయి, డిపిఓ హరి ప్రసాద్, జెడ్పీ సీఈవో రమాదేవి, డిఎస్ఓ రాజేందర్, డిఏం కృష్ణవేణి, డిసిఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుంది

నిర్మల్, ఏప్రిల్ 1(ఎ.ఎం.ఎస్): రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ అన్నారు. శనివారం జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామంలో తిరుమల గ్రామైక్య సంఘం, డిఆర్డిఏల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు.

రైతులు మధ్య దళారులను నమ్మక ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పాపన్నపేట, ఏప్రిల్ : 1(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని శానాయిపల్లి, గాజుల గూడెం, నామాపూర్, నార్సింగి, మరియు అర్కెల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని మెదక్ జిల్లా డిఆర్డిఏ అదనపు ప్రాజెక్టు అధికారిణి సరస్వతి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఎం మోహన్, తహశీల్దారు లక్ష్మణ్ బాబు, ఏపీఎం జి.సాయిలు, వివిధ గ్రామాల గ్రామ సంఘాల అధ్యక్షురాలు, ఐకెపి సీసీలు, విఓఏ లు మరియు రైతులు పాల్గొన్నారు.